RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 304 | పబ్లిషర్ : కొక్కు రవికుమార్ | శుక్రవారం 25 - 9 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00


### టర్కీలో భారీ భూకంపం.. 5.8 తీవ్రతతో కంపించిన భూమి

టర్కీలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.8 తీవ్రత నమోదైనట్లు ప్రాథమిక సమాచారం. భూకంపం కారణంగా దియార్‌బకిర్, అదియమాన్, షాన్లియుర్ఫా సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. ముఖ్యంగా దియార్‌బకిర్‌లో భూకంప ప్రభావం ఎక్కువగా కనిపించినట్లు ప్రాథమిక నివేదికలు వెల్లడించాయి. భూకంపం సంభవించిన వెంటనే దాని తీవ్రతను 5.5గా అధికారులు అంచనా వేశారు.

### కోటీశ్వరులతో కిక్కిరిసిపోతున్న చంచల్‌గూడ జైలు!

హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు ఇప్పుడు 'కోటీశ్వరుల జైలు'గా మారిపోయింది. వందల కోట్ల రూపాయల అక్రమాస్తులు కూడబెట్టి, అవినీతికి పాల్పడి ఏసీబీకి పట్టుబడుతున్న బడా అధికారులు ఇప్పుడు ఈ జైలుకే చేరుతున్నారు. దీంతో ఒకప్పుడు సాధారణ ఖైదీలతో ఉండే ఈ జైలు, ఇప్పుడు కోట్ల రూపాయల ఆస్తులున్న వారితో నిండిపోతోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. తాజాగా, నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్ ఆదాయానికి మించి రూ.100 కోట్ల ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలుకు చేరారు

## సుప్రీంకోర్టులో దానం పిటిషన్ తిరస్కరణ..

# ఇక ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికే!

**- దానం నాగేందర్ అనర్హత వేటును సమర్థించిన సుప్రీంకోర్టు- ఉప ఎన్నికలో పోటీ చేసుకోవాలని సూచన- పదవితో పాటు పార్టీ మారితే ఫిరాయింపేనని స్పష్టీకరణ- తీర్పు నేపథ్యంలో సీఎం నివాసానికి వెళ్లిన దానం-సుప్రీం తీర్పు పట్ల బీఆర్ఎస్, బీజేపీ హర్షం**




**న్యూఢిల్లీ,సెప్టెంబర్,24:**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. ఉపఎన్నికలో పోటీ చేయాలని సూచించింది. పదవితో పాటు పార్టీ మారితే ఫిరాయింపు కిందకే వస్తుందని, అది తప్పని తేల్చి చెప్పింది. దీంతో హైకోర్టు తీర్పు అమల్లోకి రానుంది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ గెలిచారు. 2024లో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీనిపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 18న దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిం చింది. ఖైరతాబాద్ నియోజకవర్గం ఖాళీ అయినట్లు కూడా పేర్కొంది. ఆ తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. అయితే సుప్రీంకోర్టు ఆయన అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఖైరతాబాద్ ఎమ్మెల్యే పదవి ఖాళీగా మారిన నేపథ్యంలో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడే వరకు దానం నాగేందర్ ఖైరతాబాద్ వినాయకుడి వద్దే ఉన్నారు. నిమజ్జన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. తీర్పు నేపథ్యంలో ఆయన అక్కడి నుంచి బయలుదేరి సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లినట్లు సమాచారం. తదుపరి కార్యాచరణపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు సుప్రీంకోర్టు తీర్పు పట్ల బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు హర్షం వ్యక్తం చేశాయి.

## బీజేపీలో భారీ..

# సంస్థాగత మార్పులు

**- తెలుగు రాష్ట్రాల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్.. తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్- ఏపీ, తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్ నియామకం-తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్ బాధ్యతలు-ఆంధ్రప్రదేశ్‌తో సహా 5 రాష్ట్రాలకు జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్-దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శుల నియామకం**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్,24:**బీజేపీ తమ సంస్థాగత నిర్మాణంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, సంయుక్త ప్రధాన కార్యదర్శులను నియమించింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కూడా కొత్త బాధ్యులను కేటాయించింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్‌ను నియమించారు. ఆయన హైదరాబాద్ కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర సంయుక్త సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కేంద్రంగా పనిచేసేందుకు దశరథ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ మార్పుల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై అధిష్టానం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. జాతీయ స్థాయిలోనూ పలు కీలక నియామకాలు జరిగాయి. జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్‌ను నియమించగా, ఆయనకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా రాష్ట్రాల బాధ్యతలు అప్పగించారు. ఆయన ముంబై కేంద్రంగా పనిచేస్తారు. మరో జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా సౌదాన్ సింగ్‌ను నియమించి, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ బాధ్యతలను కేటాయించారు. మహారాష్ట్రకు అజయ్ జమ్వాల్, బీహార్‌కు భిఖూభాయ్ దల్సానియా, ఝార్ఖండ్‌కు పవన్ సాయి, గుజరాత్‌కు రత్నాకర్, ఉత్తరాఖండ్‌కు ఫణీంద్రనాథ్ శర్మ, పంజాబ్-చండీగఢ్‌కు మంత్రి శ్రీనివాసులు, ఉత్తరప్రదేశ్‌కు ధరమ్‌పాల్, పశ్చిమ బెంగాల్‌కు అమితాబ్ చక్రవర్తిని రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. అసోం, త్రిపుర రాష్ట్రాలకు రవీంద్ర రాజు, హిమాచల్ ప్రదేశ్‌కు సిద్ధార్థన్, ఢిల్లీ-హర్యానాకు పవన్ రాణా, ఛత్తీస్‌గఢ్‌కు కరమ్‌వీర్, మధ్యప్రదేశ్‌కు చంద్రశేఖర్, ఒడిశాకు మానస్ మహంతిని నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలకు సంబంధించిన సర్క్యులర్‌ను పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ అన్ని రాష్ట్ర శాఖలకు పంపించారు.

## మీ మధ్య ఎప్పుడూ వివాదాలేనా?..

# కృష్ణా జలాల వివాదంపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్,24:**కృష్ణా నదీ జలాల పంపకాల వివాదంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు మధ్య నదీ జలాల విషయంలో ఎప్పుడూ వివాదాలేనా? అని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. కృష్ణా జలాల వివాద ట్రైబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన ధర్మాసనం, తదుపరి విచారణను నవంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. 2010లో బ్రిజేష్ కుమార్ నేతృత్వంలోని ట్రైబ్యునల్, కృష్ణా నదిలో నీటి లభ్యతను 65 శాతం విశ్వసనీయత ఆధారంగా లెక్కగట్టింది. దీనివల్ల కర్ణాటకకు అదనపు జలాలు కేటాయింపుతో పాటు, ఆల్మట్టి డ్యాం ఎత్తును పెంచుకునేందుకు మార్గం సుగమమైంది. ఈ నిర్ణయంతో తమ రాష్ట్రంలోని శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులతో పాటు కృష్ణా డెల్టాకు నీటి ప్రవాహం (ఇన్‌ఫ్లో) తీవ్రంగా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రదేశ్ 2014లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అప్పట్లో ట్రైబ్యునల్ తీర్పుపై గెజిట్ నోటిఫికేషన్‌ను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు స్టే విధించింది. రాష్ట్ర విభజన తర్వాత ఈ కేసులో తెలంగాణ కూడా భాగస్వామిగా చేరింది. విచారణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, కర్ణాటక తమ హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. వేల కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టినప్పటికీ, దిగువ రాష్ట్రంగా నీటిని వినియోగించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యంతర ఉపశమనంగా కనీసం 65 నుంచి 70 టీఎంసీల నీటిని వాడుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దీనికి కర్ణాటక తరఫు న్యాయవాది బదులిస్తూ, ఏపీ చెబుతున్న గణాంకాలు సరైనవి కావని వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, ఈ వివాదంపై పూర్తిస్థాయి విచారణ జరపడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది.

## బాలాపూర్‌కు ముందే రికార్డు మోత..


# హైదరాబాద్‌లో కోటి పలికిన గణేశుడి లడ్డూ!




**హైదరాబాద్,సెప్టెంబర్,24:**హైదరాబాద్‌లో గణేశ్ లడ్డూ వేలం పాటలో మరోసారి భారీ ధర నమోదైంది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కీర్తి రిచ్‌మండ్ గేటెడ్ కమ్యూనిటీలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన వేలంలో గణపతి లడ్డూ ఏకంగా రూ.1.01 కోట్లు పలికింది. ప్రతి ఏటా పోటాపోటీగా జరిగే ఈ వేలంలో ఈసారి శక్తిమాన్ బృంద సభ్యులు లడ్డూను కైవసం చేసుకున్నారు. కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లో లడ్డూ వేలానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. కమ్యూనిటీ వాసులు నాలుగు గ్రూపులుగా విడిపోయి ప్రతి ఏటా పోటీ పడుతుంటారు. ఈసారి కూడా అర్ధరాత్రి వరకు ఉత్కంఠభరితంగా సాగిన వేలంలో శక్తిమాన్ బృందం విజయం సాధించింది. గతేడాది (2025) ఇదే కమ్యూనిటీలో లడ్డూ రికార్డు స్థాయిలో రూ.2.31 కోట్లు పలకడం గమనార్హం. ఆ రికార్డుతో పోలిస్తే ఈసారి ధర తక్కువే అయినప్పటికీ, కోటి రూపాయల మార్క్‌ను దాటడం నగరంలో చర్చనీయాంశంగా మారింది. స్వామివారి లడ్డూను దక్కించుకోవడం వల్ల శుభం, ఐశ్వర్యం కలుగుతాయనే బలమైన విశ్వాసంతో భక్తులు ఎంతటి ధరకైనా వెనుకాడటం లేదు. హైదరాబాద్‌లోని గేటెడ్ కమ్యూనిటీలలో లడ్డూ వేలం పాటలు కోట్లలో జరుగుతుండగా, ఇప్పుడు అందరి దృష్టి తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే బాలాపూర్ లడ్డూ వేలంపై కేంద్రీకృతమైంది. రేపు చారిత్రక బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం జరగనుంది. 1994లో కేవలం రూ.450తో మొదలైన ఈ వేలం ప్రస్థానం, మూడు దశాబ్దాల్లో లక్షల రూపాయలకు చేరింది. గతేడాది బాలాపూర్ లడ్డూను కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ రూ.35 లక్షలకు దక్కించుకోగా, 2024లో రూ.30.01 లక్షలు పలికింది. ఈసారి పూరీ జగన్నాథ ఆలయ నమూనాలో ఏర్పాటు చేసిన మండపంలో కొలువైన బాలాపూర్ గణపయ్య లడ్డూ (21 కిలోలు) కొత్త రికార్డు సృష్టిస్తుందా? అన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. గేటెడ్ కమ్యూనిటీలలో కోట్లలో ధర పలుకుతున్న నేపథ్యంలో బాలాపూర్ లడ్డూ ఆ రికార్డులను అందుకుంటుందా? లేదా? అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. బాలాపూర్ వేలం అనంతరం జరిగే గణేశుడి శోభాయాత్రతోనే నగర నిమజ్జనం ప్రారంభం కావడం ఆనవాయతీ.

## మీర్‌పేట్‌లో బస్సులో భారీ అగ్నిప్రమాదం..

# తృటిలో తప్పిన పెను ప్రమాదం!



**హైదరాబాద్,సెప్టెంబర్,24:**హైదరాబాద్‌లోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బస్సులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దర్శనం కోసం శ్రీశైలం వెళ్తున్న ప్రయాణికుల బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అయితే డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు.నాగోల్‌కు చెందిన శ్రీ మహాలక్ష్మి రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన సుమారు 150 మంది గణేష్ విగ్రహ నిమజ్జనం, దర్శనం కోసం మూడు బస్సుల్లో శ్రీశైలానికి బయలుదేరారు. ఈ క్రమంలో రాత్రి సుమారు 2 గంటల సమయంలో గాయత్రి నగర్ సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద రెండు బస్సుల్లో డీజిల్ పోస్తున్నారు. అదే సమయంలో ప్రధాన రహదారిపై నిలిపి ఉంచిన TS15T8558 నంబర్ గల శ్రీ లక్ష్మీ నరసింహ ట్రావెల్స్ బస్సులో కుడివైపు ఇంజిన్ భాగం నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన డ్రైవర్ వెంటనే బస్సు నుంచి దిగి ప్రయాణికులను అప్రమత్తం చేశారు. దీంతో ప్రయాణికులంతా వెంటనే బస్సు నుంచి బయటకు వచ్చారు.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రయాణికుల్లో ఎవరికీ గాయాలు కూడా కాలేదు. అయితే మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమై భారీగా నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకుని.. ప్రయాణికులు, ఇతర వాహనదారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టారు. బస్సులో మంటలు చెలరేగడానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నాలుగు హైకోర్టుల్లో 12 మంది

# అదనపు న్యాయమూర్తులు పర్మినెంట్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్,24:**దేశంలోని నాలుగు ప్రధాన హైకోర్టుల్లో విధులు నిర్వర్తిస్తున్న 12 మంది అదనపు న్యాయమూర్తులను శాశ్వత (పర్మినెంట్) న్యాయమూర్తులుగా నియమించేందుకు సుప్రీంకోర్టు కొలీజియం ఆమోదం తెలిపింది. సమావేశమైన సర్వోన్నత న్యాయస్థాన కొలీజియం.. ఆంధ్రప్రదేశ్, కేరళ, ఉత్తరాఖండ్, గువాహటి హైకోర్టులకు సంబంధించి ఈ ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపింది.

ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చెందిన ఐదుగురు అదనపు న్యాయమూర్తులను శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీరిలో జస్టిస్ మహేశ్వరరావు కుంచం, జస్టిస్ తూట చంద్ర ధన శేఖర్ (టి.సి.డి. శేఖర్), జస్టిస్ చల్లా గుణరంజన్, జస్టిస్ అవధానం హరి హరనాథ శర్మ, డాక్టర్ జస్టిస్ యాదవల్లి లక్ష్మణరావు ఉన్నారు. ఈ మేరకు సుప్రీంకోర్టు కొలీజియం అధికారిక ప్రకటనను విడుదల చేసింది.మరోవైపు కేరళ హైకోర్టుకు చెందిన ఐదుగురు అదనపు న్యాయమూర్తులు జస్టిస్ పి. కృష్ణకుమార్, జస్టిస్ కె.వి. జయకుమార్, జస్టిస్ మురళీ కృష్ణ ఎస్., జస్టిస్ జోబిన్ సెబాస్టియన్, జస్టిస్ పి.వి. బాలకృష్ణన్‌లను కూడా శాశ్వత న్యాయమూర్తులుగా నియమించేందుకు కొలీజియం ఆమోదం తెలిపింది. హరి హరనాథ శర్మ, డాక్టర్ జస్టిస్ యాదవల్లి లక్ష్మణరావు ఉన్నారు. ఈ మేరకు సుప్రీంకోర్టు కొలీజియం అధికారిక ప్రకటనను విడుదల చేసింది.వీరితో పాటు ఉత్తరాఖండ్ హైకోర్టుకు చెందిన జస్టిస్ సుభాష్ ఉపాధ్యాయ్, గువాహటి హైకోర్టుకు చెందిన జస్టిస్ కౌశిక్ గోస్వామిలను శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలని కొలీజియం నిర్ణయించింది. సుప్రీంకోర్టు కొలీజియం చేసిన ఈ ప్రతిపాదనలను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపనుంది. రాష్ట్రపతి ఉత్తర్వుల అనంతరం సంబంధిత న్యాయమూర్తులు శాశ్వత జడ్జీలుగా లాంఛనంగా బాధ్యతలు స్వీకరిస్తారు.

## సీఎన్ఎన్, పొలిటికో జర్నలిస్టులకు వైట్‌హౌస్ ప్రవేశం పునరుద్ధరించాలి

# ట్రంప్ నిషేధాన్ని రద్దు చేసిన అమెరికా న్యాయమూర్తి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సీఎన్ఎన్, ఎంఎస్ నౌ, పొలిటికో మీడియా సంస్థల జర్నలిస్టులకు వైట్‌హౌస్ ప్రవేశాన్ని నిషేధించిన నిర్ణయాన్ని ఫెడరల్ న్యాయమూర్తి తిప్పికొట్టారు. ఈ నిషేధం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ, వెంటనే ప్రెస్ పాసులు పునరుద్ధరించాలని ఆదేశించారు. యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి టిమ్ కెల్లీ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 18న ట్రంప్ ప్రకటించిన నిషేధాన్ని సవాలు చేస్తూ ఈ మూడు సంస్థలు దాఖలు చేసిన దావాలో ఈ తీర్పు వెలువడింది. 14 రోజుల పాటు నిషేధాన్ని అమలు చేయవద్దని, ప్రెస్ పాసులు వెంటనే ఇవ్వాలని ఆదేశించారు.జాతీయ భద్రత కారణాలతో నిషేధం విధించినట్లు ప్రభుత్వం వాదించినా, చెప్పి నిషేధించారని పేర్కొన్నారు. ఫస్ట్ అమెండ్‌మెంట్ కింద ప్రెస్ స్వేచ్ఛకు భంగం కలిగిందని, డ్యూ ప్రాసెస్ లేకుండా నిషేధం విధించారని జర్నలిస్టులు వాదించారు. ఈ న్యాయపోరాటం నవంబర్ 3న జరిగే మిడ్‌టర్మ్ ఎన్నికలకు కొన్ని వారాల ముందు వచ్చింది.

# సంపాదకీయం

## సమాజానికి చీడలా..డ్రగ్స్ మహమ్మారి !

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌషిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

# అడుగుకో అవినీతి తిమింగళం!

హైదరాబాద్, : :హైదరాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ కుమార్ నివాసాలపై జరిగిన ఏసీబీ దాడులు, అక్కడ బయటపడిన రూ. 100 కోట్ల అక్రమ ఆస్తుల ఉదంతం నగరంలో అవినీతి ఏ స్థాయిలో వేళ్లూను కుందో మరోసారి నిరూపించింది. నెలకు లక్షన్నర రూపాయల పరిమిత జీతం తీసుకునే ఒక ప్రభుత్వ ఉద్యోగి, కొద్ది సంవత్సరాల వ్యవధిలోనే ఇంతటి భారీ సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించగలిగారనే ప్రశ్న సామాన్యుడిని విస్మయానికి గురిచేస్తోంది. హైదరాబాద్ మహానగర పరిధిలోని ప్రభుత్వ శాఖలైన జీహెచ్ఎంసీ, జలమండలి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అవినీతి అనేది ఒక సమాంతర ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందింది. లంచాల రూపంలో వస్తున్న ఈ అక్రమ సొమ్మంతా మెట్రో నగర శివార్లలోని రియల్ ఎస్టేట్ రంగంలోకి అడ్డూఅదుపూ లేకుండా ప్రవహిస్తోంది. ఐటీ కారిడార్‌లోని విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు, రీజినల్ రింగ్ రోడ్డు పరిసరాల్లోని వందలాది ఎకరాల ల్యాండ్ బ్యాంకులు మెజారిటీ భాగం ఇలాంటి కలుషిత సంపాదనతోనే కొనుగోలు చేస్తున్నారు. నిజాయితీగా సంపాదించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు లేదా వ్యాపారవేత్తల కంటే, ఇరుకు గదుల్లో కూర్చునే అవినీతి ప్రభుత్వ అధికారులే నేడు రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను శాసిస్తూ ధరలను కృత్రిమంగా పెంచుతున్నారు. అక్రమార్కుల ను పట్టుకోవడానికి ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ కేసుల పర్యవసానాలు శూన్యంగా మారుతున్నాయి. ఇటీవల వెలువడిన గణాంకాల ప్రకారం, తెలంగాణ ఏసీబీ నమోదు చేస్తున్న కేసుల్లో నిందితులకు కోర్టుల ద్వారా శిక్షలు పడుతున్న రేటు అత్యంత నిరాశాజనకంగా ఉంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో శిక్షల శాతం కేవలం 20 నుండి 25 శాతం లోపే ఉంటోంది. అంటే, పట్టుబడిన ప్రతి పది మంది అవినీతి అధికారుల్లో కనీసం ఏడుగురు చట్టంలోనిలోపాల ద్వారా క్లీన్ చిట్‌తో బయటకు వస్తున్నారు లేదా కేసులను దశాబ్దాల పాటు సాగదీసి సాక్ష్యాలు లేకుండా చేస్తున్నారు. ఈ సేఫ్ ఎగ్జిట్ భరోసాయే అధికారులను మరింతగా బరితెగించేలా చేస్తోంది.ఈ వైఫల్యానికి ప్రధాన కారణం ఏసీబీ దర్యాప్తులో కనిపిస్తున్న లోపాలు . పక్కా సాక్ష్యాధారాలను కోర్టుల ముందుంచలేకపోవడమే. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆస్తుల విలువను కట్టేటప్పుడు దర్యాప్తు అధికారులు మార్కెట్ విలువను కాకుండా పాత రిజిస్ట్రేషన్ విలువను ప్రామాణికంగా తీసుకోవడం నిందితులకు మేలు చేస్తోంది. బెనామీల పేరిట ఉన్న ఆస్తులకు, సదరు అధికారికి ఉన్న ఆర్థిక సంబంధాలను చట్టబద్ధంగా నిరూపించడంలో విఫలమవుతోంది. దీనికి తోడు, కేసు నమోదైన తర్వాత చార్జ్‌షీట్ దాఖలు చేయడానికే ఏసీబీకి సంవత్సరాల సమయం పడుతుండటంతో కీలక సాక్ష్యాలు కనుమరుగవుతున్నాయి. పట్టుబడిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో మరియు న్యాయస్థానాల్లో విచారణ జరపడానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు రావడంలో జరుగుతున్న జాప్యం అవినీతి నిరోధక చట్టం ఆత్మను దెబ్బతీస్తోంది. ఉన్నతాధికారుల, రాజకీయ నాయకుల అండదండలు ఉన్న లంచగొండులకు ఈ శాంక్షన్లు రాకుండా తెరవెనుక పెద్ద ఎత్తున లాబీయింగ్ సాగుతుంది. ఒకవేళ ఏసీబీ గట్టిగా ప్రయత్నించి సస్పెండ్ చేయించినా, కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే వారు ట్రిబ్యునళ్లు లేదా కోర్టుల నుండి స్టేలు తెచ్చుకుని, తిరిగి అదే శాఖల్లో కీలకమైన పోస్టుల్లో కొలువుదీరుతున్నారు. జలమండలి కేసులోనూ గతంలో ఇలాంటి అనుభవాలే వెలుగుచూశాయి. అవినీతి అధికారులు తమ సంపాదనను కేవలం నగదు రూపంలో కాకుండా, ఇతర దేశాల్లో పెట్టుబడులు, క్రిప్టో కరెన్సీ లేదా సుదూర ప్రాంతాల్లో బినామీల పేరుతో భూములుగా మారుస్తున్నారు. ఏసీబీ వద్ద ఉన్న పాత తరం దర్యాప్తు పద్ధతులు ఈ ఆధునిక వైట్ కాలర్ నేరాలను ఛేదించలేకపోతున్నాయి. ఫోరెన్సిక్ ఆడిటింగ్ మరియు డిజిటల్ ఎవిడెన్స్ సేకరణలో ఏసీబీ బలోపేతం కాకపోవడం వల్ల, కోర్టుల్లో నిందితుల తరపు న్యాయవాదులు సాంకేతిక కారణాలతో కేసులను కొట్టివేయించగలుగుతున్నారు. దీనివల్ల పట్టుబడటం అనేది ఒక చిన్న ప్రమాదం మాత్రమే, శిక్ష పడటం అసాధ్యం అనే భావన అవినీతి తిమింగలాల్లో బలపడింది. ఏసీబీ కేవలం దాడుల నాటి హంగామాకే పరిమితం కాకుండా, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా ఏడాది లోపే నిందితుల ఆస్తులను జప్తు చేసే అధికారాలను పొందాలి. పట్టుబడిన వెంటనే ఆస్తులను ప్రభుత్వ పరం చేసే విధానం వస్తేనే భయం మొదలవుతుంది. ఏసీబీకి స్వయంప్రతిపత్తి కల్పించడంతో పాటు, ప్రాసిక్యూషన్ విభాగాన్ని అత్యున్నత స్థాయి న్యాయ నిపుణులతో బలోపేతం చేయాలి. అప్పుడే, లక్షల్లో జీతం ఉ ండి కోట్లలో ఆస్తులు కూడబెట్టే అధికారుల అక్రమ దాహానికి బ్రేకులు పడతాయన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## అనంతలో తమ్ముళ్ల మధ్య లుకలుకలు?

అనంతపురం: ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అంతర్గత రాజకీయాలు రోజురోజుకు చర్చనీయాంశంగా మారుతున్నాయి. పార్టీ అధిష్టానం నాయకులంతా కలిసి పనిచేయాలని సూచిస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో మాత్రం వర్గపోరు తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్యంగా నామినేటెడ్ పదవుల నియామకాల తర్వాత కొన్ని నియోజకవర్గాల్లో నేతల మధ్య విభేదాలు మరింత స్పష్టంగా బయటపడుతున్నాయని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఈ విభేదాలు ఇప్పుడు బహిరంగ చర్చకు దారితీశాయి. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్‌పర్సన్‌గా పల్లవి బాధ్యతలు చేపట్టిన తర్వాత స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు కనిపిస్తున్నాయి. మొదట్లో ఆమె సిట్టింగ్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు సన్నిహితంగా వ్యవహరించారని, ఆ కారణంగానే ఆమెకు పదవి లభించిందనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపించింది.అయితే తరువాత పరిస్థితులు మారిపోయాయి. కొన్ని వ్యవహారాల్లో ఎమ్మెల్యేకు, చైర్‌పర్సన్‌కు మధ్య అభిప్రాయ భేదాలు వచ్చినట్టు ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరితో పల్లవి దగ్గరయ్యారనే చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. దీంతో స్థానికంగా రెండు వర్గాల మధ్య పోటీ వాతావరణం మరింత పెరిగిందని అంటున్నారు.ఈ పరిణామాలను గమనించిన ఎమ్మెల్యే వర్గం మార్కెట్ యార్డ్ కమిటీలోని ఇతర సభ్యులను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. కమిటీ కార్యకలాపాలు కూడా రెండు వర్గాల ప్రభావంతో సాగుతున్నాయని చెబుతున్నారు. సభ్యులు, చైర్‌పర్సన్ మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమావేశాలు, కార్యక్రమాలు కూడా సక్రమంగా జరగడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికే ఇష్టపడని పరిస్థితి ఏర్పడిందని స్థానిక నేతలు అంటున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. అధికారికంగా ఆయన ఎలాంటి ప్రకటన చేయకపోయినా, తన అనుచరులతో సమావేశాలు నిర్వహించడం, స్థానికంగా అసంతృప్తిగా ఉన్న నేతలను దగ్గర చేసుకోవడం వంటి పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన ఆయనకు అవకాశం రాకపోవడం, తర్వాత నామినేటెడ్ పదవి కూడా దక్కకపోవడం ఆయన వర్గంలో అసంతృప్తిని పెంచిందని భావిస్తున్నారు.ఈ పరిస్థితులు ఎమ్మెల్యే వర్గానికి అసహనాన్ని కలిగిస్తున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇరువర్గాల మధ్య విభేదాలు రోజు రోజుకూ తీవ్ర రూపం దాలుస్తుండటంతో పార్టీ కార్యకర్తలు కూడా అయోమయంలో పడుతున్నారని అంటున్నారు. సీనియర్ నేతలు ఇప్పటివరకు జోక్యం చేసుకోకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ అంతర్గత విభేదాలు భవిష్యత్తులో పార్టీపై ప్రభావం చూపే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది. పార్టీ అధిష్టానం సమయానికి స్పందించి నాయకుల మధ్య సమన్వయం తీసుకురాకపోతే ఎన్నికల సమయానికి సమస్య మరింత పెద్దదయ్యే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు

## ఇండియాలో 4 శాతమే పెరుగుదల..!



న్యూఢిల్లీ, : పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొంది. హర్మూజ్ మూసివేతతో గల్ఫ్ నుంచి యురోపియన్ యూనియన్‌తోపాటు ఆసియాలోని వివిధ దేశాలకు ఇంధన సరఫరా ఆగిపోయింది. దీంతో చాలా దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. అయితే ఇరాన్ శత్రు దేశాలు మినహా మిగతా ఓడలు వెళ్లడానికి అనుమతి ఇచ్చింది. అయితే హర్మూజ్‌లో ట్రాఫిక్ కారణంగా నౌకల ప్రయాణం క్లిష్టంగా మారింది. దీంతో చాలా దేశాలు చమురు ధరలు పెంచాయి. యుద్ధం ప్రారంభమైన రెండు నెలల తర్వాత భారత్ కూడా ఇంధన ధరలు పెంచింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మే 15 వరకు లీటర్ పెట్రోల్‌పై మయన్మార్ 89.7% వరకూ, లీటర్ డీజిల్‌పై 112.7% వరకూ ధరలు పెంచింది. ప్రపంచంలో ఇదే అత్యధిక పెంపు. ఇది గ్లోబల్ సరఫరాచైన్ కల్తీ, స్థానిక పాలనా వ్యవహారాలు లేదా కరెన్సీ సంక్షోభాల సంక్లిష్ట క్రియాచక్రాల ఫలితం కావచ్చు. చిన్న మార్కెట్లలో ఈ రకమైన భారీ ఒత్తిడి వాళ్ల ఆర్థిక వ్యవస్థలను నేలమాట చేస్తుంది. ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు దూకుడు, సరుకుల ధరలు అనూహ్యంగా పెరగటం, సాధ్యమైన సామాజిక అసంతృప్తికి కారణమవుతుంది.మన దాయాది దేశం పాకిస్తాన్‌లో పెట్రోల్ ధరలు 54.9 శాతం, డీజిల్ ధరలు 44.9 శాతం పెరిగాయి. మయన్మార్ తర్వాత పాకిస్తాన్‌లోనే గరిష్టంగా పెరిగింది. ఇక యూఏఈలో 52.4% (పెట్రోల్), 86.1% (డీజిల్) పెంపు, సాధారణంగా ఆయా దేశాల్లోని సబ్సిడీ తగ్గింపు లేదా గ్లోబల్ పెట్రోల్ వాహక ధరల ప్రభావం సూచిస్తుంది. అమెరికా వంటి పెద్ద మార్కెట్లలో పెట్రోల్ 44.5%, డీజిల్ 48.1% పెరగడం అనేది అంతర్జాతీయ పరిస్థితులకు అద్దం పడుతోంది. చైనా, ఫ్రాన్స్ నుంచి మధ్యంతర స్థాయిల వరకు చైనా (పెట్రోల్ 21.7%, డీజిల్ 23.7%), ఫ్రాన్స్ (పెట్రోల్ 20.9%, డీజిల్ 31%)లో మధ్యస్థాయిలో పెరగడం, వీరు ప్రపంచ ఆర్థిక సంక్షోభాల బరువును కొంత మినహాయించుకుని ఉన్నప్పటికీ ఇంకొంచెం బాధ్యత హామిలా ఉంటుందని చూపిస్తుంది. ఇవి ఉత్పత్తి కనెక్టెడ్ డిమాండ్ మార్పులు, సంచార విధానాల తాత్కాలిక అనీయతలతో కూడా రెట్టింపు కాదు.భారతంలో పెట్రోల్ ధర 4.2%, డీజిల్ 4.4% తక్కువగా కనిపిస్తుంది. ప్రభుత్వ సబ్సిడీలు లేదా పండిత కార్డుల ద్వారా ధరల నియంత్రణ కొనసాగడం. పౌర వాహనుల పై మోతాదులో డిమాండ్ పెరుగుదల కాకపోవడం లేదా స్థానిక మద్దతు విధానాలు.లేదా కరెన్సీ వాల్యూమ్స్, పర్థిత రిఫైనరీ అవుట్‌పుట్ పరిస్థితు లు తాత్కాలికంగా భారత ధరలను వశీకరించినట్లె ఉంటుంది.

## మమతా రూపొందించిన ఫుట్‌బాల్ శిల్పం.. కూల్చేసిన బీజేపీ ప్రభుత్వం



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, టీఎంసీ అధినేత్రి మమ తాబెనర్జీ స్వయంగా రూపొందించిన భారీ ఫుట్‌బాట్ శిల్పాన్ని బీ జేపీ ప్రభుత్వం కూల్చివేసింది. కోల్‌కతాలోని ప్రసిద్ధ సాల్ట్ లేక్ స్టేడియానికి గుర్తింపుగా ఉన్న ఈశిల్పం ధ్వంసం కావడం చూసి స్థానికులు నివ్వెరపోయారు. మమతా బెనర్జీ ఆలోచనతో రూపొంది ంచిన ఆశిల్పాన్ని 2017లో ఫీఫా అండర్-17 ప్రపంచ కప్‌కు ముందు ఏర్పాటు చేశారు. గత టీఎంసీ ప్రభుత్వపు చిహ్నా మైన 'బిస్వా బంగ్లా' లోగో కూడా కూడా దీనిపై ఉన్నది.కాగా, మొండెంపై ఫుట్‌బాల్ ఉన్న ఈ స్టాట్యూపై పలు విమర్శలు కూడా వచ్చాయి. దీనిని ఆవిష్కరించినప్పటి నుంచి వివాదాస్పదంగా మారింది. ఈ విచిత్ర డిజైన్‌ను పలువురు ఫుట్‌బాల్ అభిమానులు ప్రశ్నించారు. అయినప్పటికీ అనేక ప్రతిష్టాత్మక ఫుట్‌బాల్ టోర్నీలకు ఆతిథ్యం ఇచ్చిన ఈ స్టేడియానికి ఒక గుర్తింపుగా అది నిలిచింది.
మరోవైపు బెంగాల్‌లో బీజేపీ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకా రం చేసిన సువేందు అధికారి, ఆ మరునాడే ఈ నిర్మాణాన్ని తొలగిస్తామని ప్రకటించారు. క్రీడల మంత్రి నిసిత్ ప్రమాణిక్ కూడా ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు.
ప్రఖ్యాతస్టేడియం సౌందర్యానికి ఆ 'వికృతమైన' నిర్మాణం ఏమా త్రంతగినదికాదని వ్యాఖ్యానిం చారు. ఈ నేపథ్యంలో బీజేపీ ప్రభు త్వం ఈశిల్పాన్ని కూల్చివేసింది. ఇటీవల ఫుట్‌బాల్ దిగ్గజం లియో నెల్ మెస్సీ ఆతిథ్యం ఇచ్చిన సాల్ట్ లేక్ స్టేడియం వీవీఐపీ గేటు సమీపంలో ఉన్నఈ శిల్పాన్ని ఉదయం తొలగించడం చూసి స్థానికు లు ఆశ్చర్యపోయారు. 'సాల్ట్‌లేక్ స్టేడియం ముందున్న ఆ అసహ్యకర మైన నిర్మాణం గుర్తుందా? మాటిచ్చినట్లుగానే దానిని తొలగించాం' అని బీజేపీ నాయకురాలు కీయా ఘోష్ ట్వీట్ చేశారు.

## వైఎస్ రాజారెడ్డి అరచకాలు అన్నీఇన్నీకావు

### జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ అనకాపల్లి ఎంపి సిఎం రమేశ్

అమరావతి, : పులివెందులలో వైఎస్ రాజారెడ్డి చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ చెప్పుకొచ్చారు. వైఎస్ ఎలా చనిపోయారో అందరికీ తెలుసునని... ఈ విషయంలో జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సెటైర్లు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రౌడీషీట్ ఉ ందని విమర్శించారు. ఓ కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించి డబ్బు గడించిన చరిత్ర రాజారెడ్డిదని ఎద్దేవా చేశారు. అమరావతి వేదికగా మీడియాతో ఎంపీ రమేశ్ మాట్లాడారు. ఓ మైన్ ఓనర్‌ను అంతమొందించి రాజారెడ్డి గనులు దక్కించుకుని ధనవంతుడయ్యారని విమర్శించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణాన్ని, మాజీ మంత్రి వివేకారెడ్డి మరణాన్ని జగన్ వేరేలాగా చిత్రీకరిస్తున్నారని ఎంపీ రమేశ్ అన్నారు. వివేకా హత్య కేసులో జగన్ హస్తం ఉందా..?, లేదా..? అనేది ఓపెన్ పోల్ పెట్టాలని సవాల్ చేశారు. ఈ కేసుతో జగన్‌కి సంబంధం లేదని వస్తే తాను రాజకీయాలు వదిలేస్తానని ఛాలెంజ్ చేశారు. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాల గురించి తెలిసిపోయిందని.. అందుకే ఆయన ఇప్పుడు తాను మంచివాడిని అని చెబుతున్నారని అన్నారు. వివేకా కేసులో సీబీఐ విచారణ చేసి భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసిందని ప్రస్తావించారు. ఎస్టీ కులాన్ని అడ్డుపెట్టుకుని రాజారెడ్డి దోపిడీలు చేశారని.. ఇలా పోలీసుల రికార్డుల్లో కూడా ఉందని గుర్తుచేశారు. పులివెందులలో పార్నపల్లి గ్రామంలో రాజారెడ్డి చేసిన ఆకృత్యాలకు ఇంకా సజీవ సాక్షులు ఉన్నారని చెప్పుకొచ్చారు. రాజారెడ్డి ఎందరినో రాజకీయ లబ్ధి కోసం హత్య రాజకీయాలు చేశారని ఆరోపించారు. రాజారెడ్డిని హత్య చేసింది ఆయన వల్ల ఇబ్బంది పడిన బాధితులేనని చెప్పుకొచ్చారు.

## వంటగ్యాస్ కొరతపై హోటల్స్ యజమానుల ఆందోళన

### ఆర్థిక మంత్రి పయ్యావులతో కలసి చర్చలు
### ఆంక్షలతో హోటల్స్ నడిపేందుకు సిద్ధమని వెల్లడి
### నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి

అమరావతి: రాష్ట్రంలో వంటగ్యాస్ కొరత తీవ్రమవుతున్న నేపథ్యంలో విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అమరావతిలోని సచివాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. గ్యాస్ కొరత కారణంగా హోటల్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పలు కీలక చర్యలపై చర్చించారు. విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్యాస్ పొదుపు కోసం తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ పలు ప్రతిపాదనలు మంత్రి ముందు ఉంచారు. గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు హోటళ్ల పనివేళలను కుదించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి హోటళ్లకు సెలవు దినంగా ప్రకటిస్తే గ్యాస్ పొదుపునకు అవకాశం ఉంటుందని సూచించారు. రెస్టారెంట్లలో లభించే మెనూను కుదించాలని, అలాగే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని నియంత్రించడం ద్వారా గ్యాస్ వినియోగాన్ని అదుపు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం రెస్టారెంట్లకు కేవలం 75శాతం మాత్రమే గ్యాస్ సరఫరా జరుగుతోందని, హోటళ్లకు ఇచ్చే కోటా గ్యాస్ మరో రెండు రోజుల్లో పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉ ందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ్గ ÷వ్ స్టార్ హోటల్స్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ, ÷వ్ స్టార్ హోటళ్లకు మరో 5 నెలల వరకు సరిపడా అఔఉ గ్యాస్ కనెక్షన్ ఉందని తెలిపారు. అయితే, సాధారణ హోటళ్లు మూతపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉ ందన్నారు. హోటల్ యజమానుల సమస్యలను విన్న మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు. అన్ని హోటళ్లు ఒకేసారి కాకుండా, ప్రాంతాల వారీగా షెడ్యూల్ ప్రకారం తెరిచి ఉ ంచేలా ఆలోచన చేయాలని మంత్రి సూచించారు.

# చిన్న పిల్లల ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

## ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులతో సీపీ , డీ.ఎం హెచ్.ఓ సమీక్ష






నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 24 (ప్రజాగళం ) ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు.ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న సంఘటనను దృష్టిలో ఉంచుకొని , నిజామాబాద్ జిల్లాలో చిన్నారులకు వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలను సమీక్షించేందుకు ప్రత్యేక సమావేశం కామెండ్ కంట్రోల్ హాల్ లో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు , వైద్యులు , సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో చిన్నారుల భద్రత , అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు , అగ్ని ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. ప్రత్యేకంగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో అగ్నిమాపక పరికరాల అందుబాటు , వాటి పనితీరు , అత్యవసర నిష్క్రమణ మార్గాలు , ఫైర్ అలారం వ్యవస్థ , విద్యుత్ భద్రత , సిబ్బందికి ఫైర్ సేఫ్టీపై అవగాహన , అత్యవసర సమయంలో రోగులను సురక్షితంగా తరలించే విధానం తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారులు చికిత్స పొందుతున్న ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆసుపత్రుల యాజమాన్యాలు ముందస్తు భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ , ఫైర్ సర్వీసెస్, వైద్య సిబ్బంది సమన్వయంతో వేగంగా స్పందించే విధంగా అవసరమైన ఏర్పాట్లు , మాక్ డ్రిల్ నిర్వహించాలి అని సూచించారు .ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని , లోపాలు గుర్తించినట్లయితే వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని సమావేశంలో సూచించారు.చిన్నారులు , వారి తల్లిదండ్రులు, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా,ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు పోలీస్ , వైద్య ఆరోగ్య శాఖ, ఫైర్ సర్వీసెస్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీ ఎన్ శుభం ప్రకాష్ , డిఎం అండ్ హెచ్ ఓ బి. రాజశ్రీ , జిల్లా ఫైర్ అధికారి టి. పరమేశ్వర్ , ఎన్.ఎస్.సి ప్రెసిడెంట్ డాక్టర్ కవిత రెడ్డి , డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ , ఐ.ఎం.ఏ ప్రెసిడెంట్ డాక్టర్ విశాల్ , ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ శ్రీ పి.వి రాజేశ్వర్ రావ్ , నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ , సిసిఆర్.బి , ఎ.సి.పి లు శ్రీ ప్రకాష్ , వెంకటేశ్వర రెడ్డి , శ్రీనివాస్ , మస్తాన్ అలీ , గురు నాయుడు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి , మల్లేశం, జిల్లాలోని చిన్నపిల్లల సంబంధించిన డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 1300 మంది పోలీసులతో భారీ ఏర్పాట్లు

## డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ, 200 సీసీ కెమెరాలతో గట్టి నిఘా.

### గణేష్ విగ్రహాల నిమజ్జనానికి సిద్ధమైన రథం



నిజామాబాద్ సెప్టెంబర్ 24 ( ప్రజాగళం ప్రతినిధి ) గణేష్ శోభా యాత్రకు నిజామాబాద్ పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది. శోభాయాత్ర సాగే ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ఉదయం దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుంది. ఇందుకోసం సార్వజనిక్ గణేష్ మండలి వారు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. దారి పొడవున అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేశారు. ఇప్పటికే రథయాత్ర సాగే ప్రాంతాలలో గుంతలను పూడ్చివేశారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తో పాటు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త రూట్ మ్యాప్ ను పరిశీలించారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త అధికారులకు సూచించారు. భారీ వినాయక విగ్రహాలను బాసర తో పాటు ఉమ్మెడ తదితర గోదావరి లో నిమజ్జనం చేసే విధంగా ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రమాదాలు జరగకుండా నిమ జ్జన ప్రదేశాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లలోని అన్ని గణేష్ విగ్రహాల నిమజ్జనోత్సం శోభాయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు.గణేష్ నిమజ్జనోత్సవ శోభాయాత్ర శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, అన్ని డివిజన్ పరిధిలలో ప్రధాన నిమజ్జన మార్గాల్లో దాదాపు 1300 మందికి పైగా పోలీస్ సిబ్బందిని నియమించామని,సీసీ కెమెరాల ద్వారా నిఘా డ్రోన్ కెమెరాలతోపర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాట్లు చేపట్టారు. ఏర్పాట్లను పోలీస్ సిబ్బందితో పాటు ఎక్సైజ్ శాఖ, ఫారెస్టు శాఖ, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ వారితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రజలకు సూచించారు. రథయాత్ర సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను డైవర్షన్ చేశారు. ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో ఉపయోగించాలని,డి.జేలు పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఎటువంటి పుకార్ల ను నమ్మకుండా గణేష్ శోభాయాత్రను

శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, పోలీసులకు సహకరించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రజలకు సూచించారు.మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర సమయంలో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 112 డయల్, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 87126-59700 సంప్రదించాలని తెలిపారు.ప్రజలందరూ ఈ గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు.

# అమ్రాత్ తండా లో ఘనంగా వినయ్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఆర్మీర్ సెప్టెంబర్ 23 (ప్రజాగళం) మాకూరు మండలం అమ్రాద్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినయ్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వినయ్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ నందిని ఉప సర్పంచ్ సంతోష్ , గ్రామ కమిటీ అధ్యక్షుడు జగవత్ రమణ నాయక్, బూత్ అధ్యక్షుడు మౌన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు గంగారం తదితరులు పాల్గొన్నారు.

# గుండె వ్యాధిగ్రస్తుల్లో లక్షణాలను గుర్తించి జాగ్రత్త చేపట్టాలి :డాక్టర్ ఎంఎస్ ఆదిత్య




ఆర్మూర్ సెప్టెంబర్ 23 (ప్రజాగళం)సమాజంలో ప్రతి ఒక్కరికి హార్ట్ బీట్ మానవ మనుగడకు ఒక అవకాశంగా భావించాలని యశోద హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ ఎమ్మెస్ ఆదిత్య స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని ఎంజే హాస్పటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ ఎమ్మెస్ ఆదిత్య మాట్లాడుతూ ,మానవ దయానందిన జీవితంలో శరీరంలో వచ్చే మార్పులను గుర్తించాలన్నారు.గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు ముందు వచ్చే లక్షణాలను గుర్తించి జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈనెల 29న హార్ట్ డే సందర్భంగా గుండె జబ్బుల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలని కార్డియాలజిస్టులు యాక్షన్ చేయబోతున్నారన్నారు. తొంభై శాతం గుండె జబ్బులు అరకట్టేందుకు ముందుగా వచ్చే ఆరోగ్య సమస్యలను గుర్తించాలన్నారు. గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు ముందుగా వచ్చే షుగర్, బిపి ఆయాసం ,అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. ఇలాంటి లక్షణాలు కనిపించిన వారిని ముందుగా బిపి షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి గుండె జబ్బు నిర్ధారిస్తామన్నారు.. గుండె జబ్బు లక్షణాలు ఉన్న వారిని వెంటనే శస్త్ర చికిత్సలు జరుగుతామన్నారు. గతంలో ఉబకాయం లాంటి వారికి గుండె జబ్బులు వచ్చేవని అన్నారు. గుండె జబ్బుల పరీక్షల కోసం ఆర్మూర్ పట్టణంలో ఎం జె హాస్పిటల్ లో ప్రతి నెల రెండు రోజులపాటు గుండె సంబంధిత రోగులకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. చివరి వారంలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్స్ సాయినాథ్ రెడ్డి, సాయికుమార్ లు ఉన్నారు.

# గణేష్ నిమజ్జనం సందర్బంగా శాంతి భద్రతలను దృష్టి లో ఉంచుకొని వైన్స్ షాపులు,కల్లు దుకాణాలు బంద్ : పోలీస్ కమిషనర్ వెల్లడి....




బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 24: (ప్రజా గళం) నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్, నిజామాబాద్,ఆర్మూర్ డివిజన్ పరిధిలో గల వైన్స్ షా పులు,కల్లు దుకాణాలు మూసి ఉంచాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశించారు.ఈ నెల 25 సాయంత్రం నుండి వైన్స్,కల్లు దుకాణాలు బంద్ చేయాలని అన్నారు.సెక్షన్ 20(1) తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారంగా..గణేష్ నిమజ్జనం నేప థ్యంలో జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలో గల వైన్స్ దుకాణాలు,కల్లు డిపోలు,ఐ.ఎమ్.ఎల్ షాప్స్ / బార్ లు,/క్లబ్బులు/టాడి-1 అలాగే టి.యస్.బి.సి.ఎల్ తదితర వాటిని ఈ నెల సాయంత్రం 6 గంటల నుండి తేది : 27 తేదీ ఉదయం 6 గంటల వరకు మూసి ఉం చాలని సిపి.పి.సాయి చైతన్య తెలిపారు.ఈ నిబంధన లు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# పోచారం గ్రామంలోని విపషణ ధ్యాన కేంద్రంలో వ్యక్తి ఆత్మహత్య...ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ వెల్లడి..

ఎడపల్లి,సెప్టెంబర్ 24: (ప్రజా గళం)నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం పోచారం గ్రా మంలోని విపాసన ధ్యాన కేంద్రంలో డోంగ్రే అశోక్(55) అనే వ్యక్తి గురువారం మధ్యాహ్నం సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తెలిపిన వివరాలు ప్రకారం..నిర్మల్ జిల్లా భైంసా గ్రామంలోని శాస్త్రి నగర్ కాలనీకి చెందిన డోంగ్రే అశోక్ కుమారుడు రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.అప్పటి నుండి అశోక్ మానసికంగా క్రుంగిపోతు మనోవేదనకు గురవుతు న్నాడని,ఎవరితో సరిగా మాట్లాడకుండా ముభవంగా ఇంటి వద్దనే ఉంటున్నాడని కుటుంబ సభ్యులు తెలి పారు.డోంగ్రే అశోక్ ఆరోగ్యం బాగాలేదని,మానసిక ప్రశాంతతకు కోసం కుటుంబ సభ్యులు ఎడపల్లి మండ లం పోచారం గ్రామంలోని విపాషణ ధ్యాన కేంద్రానికి ఈ నెల 16వ తేదీన తీసుకువచ్చి జాయిన్ చేశారు.ధ్యాన కేంద్రంలో ఉంటున్నాడు.అయితే 23 తేదీన రాత్రి భోజ నం చేసిన అశోక్ తన రూమ్ లో పడుకుంటానని చెప్పి వెళ్లాడని అన్నారు.రూమ్ కు వెళ్లిన డోంగ్రే అశోక్ గురు వారం మధ్యాహ్నం వరకు కూడా బయటకు బయటకు రాకపోయేసరికి అనుమానం వచ్చి తలుపులు పగుల గొట్టి లోపలకెళ్లి చూడగా ఫ్యాన్ కు తాడుతో ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకుని ఉన్నాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమ తెలిపారు.

# పోషక ఆహారంతోనే ఆరోగ్యం....

## -ఐసీడీఎస్ సూపర్ వైజ ర్ సావిత్రి వెల్లడి...నెహ్రూనగర్ లోని అంగన్ వాడి కేం ద్రంలో గర్భిణీ మహిళలకు శ్రీమంతం,చిన్నారులకు అన్నప్రాసన...



ఎడపల్లి,సెప్టెంబర్ 23: (ప్రజా గళం)పౌష్టికాహారంతోనే చిన్నారి పిల్లలు ఆరోగ్యంగా ఉంటా రని,అంతేకాకుండా గర్భిణీలు,బాలింతలు ఆరోగ్యావం తంగా ఉంటారని ఐసిడిఎస్ ఎడపల్లి మండల సూపర్ వైజార్ సావిత్రి అన్నారు.ఎడపల్లి మండలం నెహ్రూనగ ర్ గ్రామంలోని హేమమాలిని అంగన్ వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీ మహి ళలకు శ్రీమంతాలు చేశారు.సాంప్రదాయ పద్ధతిలో గర్భిణీ మహిళలకు పసుపు కుంకుమ,పువ్వులు, పండ్లు,గాజులు,జాకెట్ బట్ట,ఒడిలో పెట్టి వారి నెత్తిన అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు.అనంతరం చిన్న పిల్లలకు అన్న ప్రాసన చేసి తినిపించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ సావిత్రి మాట్లాడుతూ.. గర్భిణీలు కడుపులోని బిడ్డ ఎదగడానికి మంచి పౌష్టికా హారం తీసుకోవాలని,ఆకు కూరలు,కూరగాయలు, పండ్లు పప్పు వంటి తీసుకోవడం వలన అప్పుడే పుట్ట బోయే బిడ్డ బలంగా ఆరోగ్యావంతంగా పుడతారని, బాలింతలు కూడా బలమైన పోషకాహారం తీసుకోవాలని,తమ పిల్లలకు తల్లి పాలు తప్పనిసరిగా పట్టాలని, ముర్రి పాలు పిల్లలకు చాల పోషకాలు ఉంటాయని అన్నారు.ఎదిగే కొద్దీ పౌష్టికాహారం పెట్టాలని సూచించా రు.గ్రామ ఉపసర్పంచ్ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ.. అంగన్ వాడీ కేంద్రాలలో చదువుకునే చిన్నారి పిల్లలతో కేంద్రాలకు వచ్చే గర్భిణుల మహిళలకు,బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయడం,చిన్నారులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం సంతోషకరమన్నా రు.నెహ్రూనగర్ లోని అంగన్ వాడీ కేంద్రాల టీచర్లు చిన్నారులకు,గర్భిణీలకు,బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందజేయడం,వారి ఆరోగ్య క్షేమాలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకోవడం పట్ల అంగన్ వా డీ టీచర్లను ఉపసర్పంచ్ ఇమ్రాన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కేంద్రాల టీచర్ లు హెమ మాలిని,సఫియాబేగం,సైమ ఫిర్దోస్,శశి కళ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శర్మ కుటుంబానికి బ్రాహ్మణ ఐక్యవేదిక అండ



ప్రజాగళం,ప్రతినిధి,(నాగార్జునసాగర్):వినాయక చవితి రోజున నాగార్జునసాగర్‌లో జరిగిన దుర్ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురై స్వర్గస్తులైన బ్రహ్మశ్రీ దత్తు ప్రసాద్ శర్మ కుటుంబాన్ని బ్రాహ్మణ ఐక్యవేదిక ప్రతినిధులు పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ ఐక్యవేదిక తరఫున కుటుంబానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న బ్రాహ్మణ కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు ఐక్యవేదిక ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంప రామారావు శర్మ, జ్యోతి కులకర్ణి పోలంపల్లి రమణ శర్మ నరసాపురం రవికిరణ్ శర్మ పాల్గొన్నారు

# నేడు బోధన్ పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా లో అంతరాయం...మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ వెల్లడి....



బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 24: (ప్రజా గళం)బోధన్ పట్టణంలో ఈ నెల 25న శుక్రవారం మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది అని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ గురువారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.పట్టణంలోని శక్కర్ నగర్ లో 2,3,4,19,20,21,22,23,24 వార్డులలో,హౌసింగ్ బోర్డులోగల 1,2,19, అలాగే గంజ్ ఏరియాలో 13,14,28 వార్డులలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది అని అయన తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ ప్రజలు సహకరించాలనికమిషనర్ జాదవ్ కృష్ణ కోరారు.

# ఆర్థిక ఆయుధంగా ఇరాన్



న్యూఢిల్లీ, : ఇరాన్?అమెరికా మధ్య ఉద్రిక్తతలు హార్మూజ్ జలసంధిని కేంద్రంగా మరింత తీవ్రస్థితి చేరాయి. చర్చలు విఫలమై, ఇరాన్ జలసంధిపై కఠిన నియంత్రణలు ప్రకటించింది. ప్రపంచ చమురు సరఫరా దీనిపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఆర్థిక ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇస్లామాబాద్‌లో 21 గంటల సుదీర్ఘ చర్చలు ఫలితం లేకుండా ముగిశాయి. అమెరికా అణు కార్యక్రమంపై 20 సంవత్సరాల ఫ్రీజ్, జలసంధి దిగ్బంధనాలు డిమాండ్ చేసింది. ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికా 'అర్థరహిత' షరతులను తిరస్కరించి, యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ చేసింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఇరాన్‌కు బ్యాడ్ న్యూస్' అని హెచ్చరించారు. ఈ క్రమంలో ఇరాన్ శత్రుదేశా లకు షాక్ ఇచ్చేలా కొత్త చట్టం రూపొందిస్తోంది.ఇరాన్ సంయుక్త సైనిక ఆదేశాలు జలసంధిని తమ పూర్తి నియంత్రణలో ఉంచుతూ, అమెరికా దిగ్బంధనాలు ఉన్నంతకాలం రవాణాను అడ్డుకుంటామని ప్రకటించాయి. గత 50 రోజుల్లో ఆంక్షలు విధించి, ఇటీవల తెరిచినా మళ్లీ మూసివేశారు. ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాకు ఇది కీల యం. తాజా నిర్ణయంతో చమురు రవాణాకు బ్రేక్ పడింది. పార్లమెంటరీ సివిల్ ఇంజనీరింగ్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రెజాయ్ కూచీ ప్రకటించిన ముసాయిదా తుది దశలో ఉంది. ఇజ్రాయెల్ సంబంధ నౌకలపై పూర్తి నిషేధం ఉంటుంది. హర్మూజ్ దాటాలంటే జాతీయ భద్రతా మండలి అనుమతి తీసుకోవాలి. యుద్ధం కారణంగా జరిగిన నష్టానికి పరిహారం చెల్లించకపోతే ప్రయాణానికి అనుమతి ఇవ్వరు. రవాణా రుసుము ఇరాన్ కరెన్సీలో మాత్రమే చెల్లించాలి. భద్రత 'ఉచితం కాదు' అని ఉపాధ్యక్షుడు మహ్మద్ రెజా ఆరిఫ్ హెచ్చరించారు. ఇరాన్ నిర్ణయంతో చమురు ధరలు 100-120 డాలర్ల వరకు రికార్డు స్థాయిలు చేరాయి. హర్మూజ్ మూసివేతతో 20 శాతానికిపైగా పెరిగే అవకాశం ఉంది. గల్ఫ్ దేశాల నుంచి 40 శాతంపైగా చమురు దిగుమతి చేసుకునే భారత్ ఇప్పుడు ఆఫ్రికా, రష్యా నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుటటోంది. మరోవైపు పెట్రోల్?డీజిల్ ధరలు 15?90 శాతం పెరిగాయి. చైనా, యూరప్‌లో కూడా ఇంధన కొరత పెరుగుతోంది. మధ్యప్రాచ్య చమురుపై ఆధారపడి ఉన్న భారత్‌లో పెట్రో ఉత్పత్తుల ధరలు ఆకాశతాకు తాయి.ఇరాన్ ప్రతీకార వ్యూహం ఆర్థిక ఆయుధంగా మారింది. చర్చలు ఆలస్యమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు. భారత్ వంటి దేశాలు వైవిధ్యమైన మూలాలపై దృష్టి పెట్టాలి.

# జాతీయ పార్టీగా జనసేన

అనంతపురం, : జనసేన నాయకత్వం ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తోంది. ఏపీలో కూటమిపరంగా అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ.. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. పార్టీ విస్తరణ పై సరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో కేరళలో ఆ పార్టీ విస్తరణ జరిగింది. ఆ రాష్ట్రంలో వివిధ పార్టీల్లోని 200 మంది నేతలు జనసేనలో చేరడంవిశేషం. జనసేన అగ్ర నేతలు నాగబాబు, రామ్ తాళ్లూరిల సమక్షంలో కేరళలో జనసేనలో చేరికలు పెరిగాయి. కేరళ నుంచి వచ్చిన వినతులు మేరకు పవన్ కళ్యాణ్ స్పందించారు. నాగబాబు తో పాటు రామ్ తాల్లూరిలను అక్కడకు పంపించారు. అయితే కేరళలో పెద్ద ఎత్తున నేతలు జనసేనలో చేరడం ఇప్పుడు కొత్త ప్రచారానికి తెరతీసింది. మున్ముందు జనసేన రాజకీయ ప్రయాణం దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించనుందని అర్థమవుతోంది.పవన్ కళ్యాణ్ఎప్పుడు దూకుడు రాజకీయాలు చేయలేదు. జనసేన పరంగా దూకుడుగా అడుగులు వేయలేదు. ముందుగా ఏపీలో సిద్ధాంత పరంగా ముందుకు వెళ్లారు. సంప్రదాయ రాజకీయ పార్టీ మాదిరిగా అస్సలు వ్యవహరించలేదు. తమ పార్టీ సిద్ధాంతాలు నచ్చితేనే కొనసా గాలని కుండబద్దలు కొట్టారు నాయకులకు. భారతీయ జనతా పార్టీ మాదిరిగా సిద్ధాంత పరంగా జనసేనను నిలబెట్టాలని చూశారు. ఈ క్రమంలో హిందుత్వ వాదాన్ని, సనాతన ధర్మ పరిరక్షణ నినాదాన్ని అందుకున్నారు. దీని వెనుక లోతైన వ్యూహం ఉంది. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. కానీ బలమైన సిద్ధాం తాల నడుమ అవి కొనసాగుతున్నాయి. తమిళనాడులో ద్రవిడ సిద్ధాం తం పూర్తిగా రాజకీయ పార్టీలను కబలించింది. అటువంటి చోట సనాతన ధర్మం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసి.. ఒక వర్గం ప్రజలను ఆకర్షించగలిగారు పవన్ కళ్యాణ్. ఇప్పుడు అదే వ్యూహంతో దక్షిణాది రాష్ట్రాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఇప్పుడు కేరళలో అది వర్క్ అవుట్ అయ్యేలా కనిపిస్తోంది.పెద్ద ఎత్తున నేతల చేరిక.. తిరువనంతపురంలోజరిగిన జనసేన సమావేశంలో చాలామంది నేతలు ఆపార్టీలో చేరారు.ప్రధానంగా నేషనల్‌లేబర్ పార్టీ, హిందుస్థాన్ అవామీ మోర్చా, ఆల్ ఇండియా ముస్లిం లీగ్ పార్టీ, లోక్ జనశక్తి పార్టీ, రాష్ట్రీయలోక్ దళ్, కాంగ్రెస్ పార్టీలనుంచి 200మందికి పైగా నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. అయితే ఈ ఉత్సాహం చూస్తుంటే మాత్రం తదుపరి లక్ష్యంగా కర్ణాటక పై దృష్టి పెట్టే ఛాన్స్ కనిపిస్తోంది. క్రమేపి తమిళనాడుతో పాటు తెలంగాణలో కూడా పార్టీ విస్తరించి.. జాతీయ పార్టీగా అవతరించే దిశగా అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా పవన్ కళ్యాణ్ భావజాలం భాషలతో పాటు ప్రాంతాలకు అతీతంగా దేశస్థా యిలో ప్రజలను ఆకట్టుకుంటుందని జనసేన నాయకత్వం భావిస్తోంది.

# గుంతల రోడ్లతో విసుగు..

## పోర్షే కారుపైనే సిమెంట్ కలిపిన యువకుడు..

బెంగళూరు: బెంగళూరు నగరంలోని గుంతల రోడ్లపై విసుగు చెందిన ఓ వ్యాపారవేత్త వినూత్నంగా తన నిరసన తెలియజేశాడు. అధికారులు పట్టించుకోకపోవడంతో తానే స్వయంగా రంగంలోకి దిగాడు. ఏకంగా తన ఖరీదైన పోర్షే కారు బానెట్‌పైనే సిమెంట్ మిశ్రమాన్ని కలిపి, రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అఖిల్ హేమాద్రి అనే వ్యాపారవేత్త తన ఎరుపు రంగు పోర్షే కారులో నిర్మాణ సామాగ్రితో దెబ్బతిన్న రోడ్డు వద్దకు చేరుకున్నాడు. ఆ తర్వాత, తన కారు బానెట్‌నే సిమెంట్ కలపడానికి ఒక ఉపరితలంగా వాడుకున్నాడు. విలాసవంతమైన కారును ఇలాంటి పనికి వాడటం అందరి దృష్టిని ఆకర్షించింది. సిమెంట్ మిశ్రమాన్ని జాగ్రత్తగా తయారు చేసి, గుంతలో వేసి రోడ్డును బాగు చేయడానికి ప్రయత్నించాడు. ఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయింది.ఓఖరీదైన స్పోర్ట్స్‌కారును రోడ్డు మరమ్మతు వంటి సాధారణ పనికి ఉపయోగించడం చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. బెంగుళూరు నగరంలో, ముఖ్యంగా వర్షాకాలం తర్వాత తరచూఎదురయ్యే గుంతల సమస్యపై ప్రజల్లో ఉన్న తీవ్ర అసంతృప్తికి ఈ సంఘటన అద్దం పడుతోందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. అఖిల్ చేసిన పని వింతగా ఉన్నా, ఒక ముఖ్యమైన సమస్యను వెలుగులోకి తెచ్చిందని ప్రశంసిస్తున్నారు.

## తెలంగాణలో పెరగనున్న..

# భూముల ధరలు



హైదరాబాద్, : తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను సవరించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది. వ్యవసాయ భూముల విలువ గరిష్ఠంగా 300 శాతం పెరగనుండగా.. ఓఆర్ఆర్ పరిసరాల్లోని ప్లాట్ల రేట్లు మూడింతలు కానున్నట్లు తెలిసింది. అపార్ట్‌మెంట్ ఫ్లాట్ల ధరలను స్వల్పంగా పెంచి.. కమర్షియల్ స్పేస్ రేట్లను మాత్రం తగ్గించాలని ప్రతిపాదించారు. రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ ఆమోదం అనంతరం ఈ కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరగడమే కాకుండా రియల్ రంగంలో పారదర్శకత రానుంది.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగానికి ఊపునిచ్చేలా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములు, నివాస స్థలాల మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో లేదా జూన్ నుంచి ఈ పెరిగిన ధరలు అమల్లోకి వచ్చేఅవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూముల విలువను సవరించడం ఇదే తొలిసారి కావడంతో రియల్‌ఎస్టేట్ రంగంలో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం.. వ్యవసాయ భూముల మార్కెట్ విలువ గరిష్ఠంగా రెండు నుంచి మూడు రెట్లు పెరగనుంది. ప్రస్తుతం ఎకరాకు రూ. 6 లక్షలుగా ఉన్న విలువ రూ. 12 లక్షల నుంచి రూ. 18 లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా నగర శివార్లలోని కోర్‌అర్బన్ ప్రాంతాల్లో మార్కెట్‌విలువ బహిరంగ మార్కెట్ రేట్ల కంటే చాలా తక్కువగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఎకరా విలువ ప్రభుత్వలెక్కల్లో రూ. 20లక్షలు ఉంటే.. బయట రూ. 10 కోట్ల నుంచి రూ. 20 కోట్లు పలుకుతోంది. ఇలాంటి చోట్ల మార్కెట్ విలువను ఏకంగా 300 శాతానికి పైగా పెంచి అసమానతలను తగ్గించాలని సర్కార్ భావిస్తోంది.ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. రీజినల్ రింగ్ రోడ్, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టుల వల్ల ఈ ప్రాంతాల్లో భూములకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. దీనికి అనుగుణంగానే ఇక్కడి ఓపెన్ ప్లాట్లు, నివాస స్థలాల ధరలను 2 నుంచి 3 రెట్లు పెంచనున్నారు. అలాగే అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల విలువను కూడా స్వల్పంగా పెంచనున్నారు. ప్రస్తుతం ఎస్ఎఫ్‌టీకి రూ.2,200 ఉన్న ధరను రూ. 2,800 కు పెంచే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో రిజిస్ట్రేషన్ ఖర్చులు పెరిగిన ప్పటికీ.. బ్లాక్ మనీ లావాదేవీలు తగ్గి పారదర్శకత పెరుగుతుందని భావిస్తున్నారు.నివాస స్థలాల రేట్లు పెరుగుతున్నా, వాణిజ్య స్థలాల విషయంలో ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం మార్కెట్ రేట్ల కంటే ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో కమర్షియల్ స్పేస్ విలువను తగ్గించాలని ప్రతిపాదిం చారు. ఎస్ఎఫ్‌టీకి రూ.7 వేలుఉన్న విలువను రూ. 6,500 కి తగ్గించే అవకాశం ఉంది. దీనివల్ల కొత్త కంపెనీలు, పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చేందుకు ఆసక్తి చూపుతాయని తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. కేబినెట్ సబ్ కమిటీ అధ్యయనం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది.

# పోలవరంపై సందేహాలకు తెర..

## పూర్తి ఎత్తుతోనే నిర్మాణం



- పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై నెలకొన్న సందేహాలకు తెర
- గరిష్ఠ ఎత్తు 45.72 మీటర్లుగా పీపీఏ అధికారిక ప్రకటన
- కేంద్ర జలశక్తి కార్యదర్శి పర్యటన తర్వాత మారిన చిత్రం
- వచ్చే ఏడాది జూన్ నాటికి తొలి దశ పనులు పూర్తికి లక్ష్యం

పోలవరం: బహుళార్థ సాధక పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో నెలకొన్న సందేహాలకు తెరపడింది. ప్రాజెక్టును దాని పూర్తిస్థాయి ఎత్తయిన 45.72 మీటర్ల వద్దే నిర్మించనున్నట్లు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) అధికారికంగా స్పష్టం చేసింది. దీంతో ప్రాజెక్టులో 194.60 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు మార్గం సుగమమైంది. పీపీఏ తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ వివరాలను పొందుపరచడంతో ప్రాజెక్టు భవిష్యత్తుపై స్పష్టత వచ్చింది.ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు ప్రాజెక్టును సందర్శించిన తర్వాత ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయన పర్యటనకు ముందు, ప్రాజెక్టును తొలి దశలో 41.15 మీటర్లకే పరిమితం చేస్తారన్న సమాచారం పీపీఏ వెబ్‌సైట్‌లో ఉండేది. అయితే, కాంతారావు పర్యటన అనంతరం ఆ వివరాలను సవరించి, గరిష్ఠ నీటిమట్టం వివరాలను చేర్చారు. ప్రాజెక్టు రెండో దశకు అవసరమైన అటవీ, పర్యావరణ అనుమతులు, భూసేకరణ, పునరావాసం వంటి అంశాలను కేంద్ర ప్రభుత్వమే పర్యవేక్షిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీతో రెండో దశ పనులకు కేంద్రం సిద్ధమవుతోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరోవైపు, ప్రాజెక్టు తొలిదశ పనులను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తిచేయాలని జల వనరుల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే స్పిల్‌వే నిర్మాణం పూర్తవగా, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యాం పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే 10.13 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు, కృష్ణా బేసిన్‌కు 80 టీఎంసీల నీటి తరలింపు, తాగునీరు, 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి వంటి ప్రయోజనాలు చేకూరనున్నాయి.అయితే, రెండో దశ పనులు ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారనున్నాయి. రెండో దశ కోసం సుమారు 86,000 నిర్వాసిత కుటుంబాలను తరలించాల్సి ఉండగా, భూసేకరణ, పునరావాసానికి రూ.28,561 కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా.

## వ్యక్తిగత దూషణల్లో నేతలు..

# ఇద్దరూ... ఇద్దరే

హైదరాబాద్, : దేశంలో మిగతా రాష్ట్రాలు వేరు.. తెలంగాణ వేరు. తెలంగాణ ఉత్తి పుణ్యానికి రాలేదు. బలిదానాల మీద.. ఆత్మ త్యాగాల మీద వచ్చింది. ఆశయాల సాధన మీద ఏర్పడింది. అందుకే తెలం గాణ అంటే ఒక పౌరుషం.. తెలంగాణ అంటే బలమైన ఆశయం. తెలంగాణ అంటే పిడికిలి బిగించిన నినాదం. సబ్బండవర్ణాలు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు, నిరసనలు, మిలియన్ మార్చ్ లు, వంటా వార్పులు చేస్తేనే తెలంగాణ ఏర్పడింది. అతడు తెలంగాణలో నాయ కులు మాట్లాడుతున్న మాటలు చూస్తే జాలి కలుగుతుంది. తెలంగాణలో మర్యాదలు ఎక్కువ గా ఉంటాయి. వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగితే తిట్టే తిట్లు కూడా అదే స్థాయిలో ఉంటాయి. ఉద్య మాన్ని శంకించిన వారికి.. తెలంగాణ ప్రజల నుంచి ఎటువంటి తిట్లు ఎదురయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అటువంటి సామాజిక ఐక్యత తెలంగాణ ప్రజల్లో నిండి ఉంది కాబట్టి స్వరాష్ట్ర సాధన సాధ్యమైంది. అంతటి గొప్ప విద్వత్తు ఉన్న తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ నాయకులు మాట్లాడుతున్న మాటలు బాధ కలిగిస్తున్నాయి. ఇందుకేనా తెలంగాణ తెచ్చుకున్నది అనే ఆవేదనను వ్యక్తం చేస్తున్నాయిరాజకీయ నాయకులు అధికారం కోసం మాత్రమే పాకులాడుతారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి అనేది వట్టి మాటలు మాత్రమే. ఏదో రాజకీయ ప్రాపకం కోసం అభివృద్ధి చేసినట్టు.. సంక్షేమానికి పాటుపడినట్టు కలరింగ్ ఇస్తుంటారు. లేకపోతే 2014లో మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఏర్పడింది. కెసిఆర్ దిగిపో యే నాటికి రెవెన్యూ లోటుకు దిగజారింది. రేవంత్ పరిపాలనలో కూడా అదే సన్నివేశం కొనసాగుతోంది.. పదవి విరమణ చేసిన ఉద్యోగులకు కనీసం రిటైర్మెంట్ బెనిఫిషరీస్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలమవుతోంది.దీనిని బట్టి తెలంగాణఆర్థిక పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు..త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ ఇలా కావడా నికి ముమ్మాటికి రాజకీయ నాయకులు కారణం. అధికారకాంక్ష.. స్వార్థం.. భారీగా వెనకేసుకోవడం వంటివాటి వల్ల తెలంగాణ సంపద మొత్తం రాజకీయ నాయకుల జేబుల్లోకి చేరిపోయింది. మద్యం అమ్మకాలు గనుక లేకుంటే తెలంగాణలో ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. నిష్టూరంగా ఉన్నప్పటికీ ఇదే కఠిన నిజం. రాజకీయ నాయకుల వ్యవహార శైలి వల్ల తెలంగాణ పరువు పోతోంది అని చెప్పుకున్నాం కదా.. అది మరోసారి నిరూపితమైంది.. జగిత్యాల సభలో కేసీఆర్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి ఏం బీమారివచ్చింది? ఏ మాయ రోగం? లాగులు ఇడ్చి కొట్టాలే.. నన్ను ఏం చేస్తావ్ నా కొడకా..ఇటువంటి మాటలుమాట్లాడారు. వాస్తవానికి కెసిఆర్ నుంచి ఇంతకంటే గొప్పగా తెలంగాణ సమాజం ఆశించదు. కఠినంగా ఉన్నప్పటికీ ఇదే నిజం. కాకపోతే కెసిఆర్ గత సంభాషణలు ఉంటే ఆయన నోటి నుంచి వచ్చిన ఆణిముత్యాలు ఎంత గొప్పగా ఉన్నాయో అర్థం అవుతుంది.రేవంత్ రెడ్డి కూడా ఇందులో తక్కువ తినలేదు. భూపాలపల్లి జిల్లాలో జరిగిన బహిరంగ సభలో జీవన్ రెడ్డిని గట్టిగానే తిట్టారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది.. జీవన్ రెడ్డి ఎందుకు మోసం చేశాడు.. అనే అంశాలపై రేవంత్ లోతుగానే మాట్లాడారు. కొన్ని సందర్భాలలో రేవంత్ రెడ్డి అదుపుతప్పారు. ఇక కెసిఆర్ ను కూడా అదే స్థాయిలో విమర్శించారు. కర్కోటకుడు అని సంబోధించారు. పాపాత్ముడు అంటూ మండిపడ్డారు.. కెసిఆర్ లాంటి ద్రోహిని వదిలిపెట్టే సవాల్ లేదని శపథం చేశారు.అటు రేవంత్ రెడ్డి, ఇటు కెసిఆర్ సీనియర్ నాయకులు. తిట్టుకుంటూనే రాజకీయమంటే అంతకు మించిన మూర్ఖత్వం ఉండదు. వ్యక్తిగత కోపాలు ఉంటే నేరుగా తేల్చుకోవాలి. అలాకాకుండా జనాన్ని ప్రభావితం చేసే విధంగా మాట్లాడటం ఎందుకు.

## అప్పు ఇచ్చేందుకు నిరాకరణ..

# రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగిని హత్య చేసిన దంపతులు

న్యూఢిల్లీ: రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగిని దంపతులు అప్పు అడిగారు. ఆయన నిరాకరించడంతో ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని హత్య చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు భార్యాభర్తలను అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. 63 ఏళ్ల మాధో రామ్ రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగి. భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడుతో కలిసి మందిర్ మార్గ్ ప్రాంతంలో నివసిస్తున్నాడు.కాగా, ఏప్రిల్ 19 ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో ఇంటి మొదటి అంతస్తులోని గదిలో కత్తి గాయాలతో మాధో రామ్ పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అతడ్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మరోవైపు మాధో రామ్ హత్యపై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు కోసం పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఫోరెన్సిక్ బృందం సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసింది. సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలించారు. అలాగే స్థానికుల నుంచి సమాచారాన్ని సేకరించారు. దీంతో భార్యాభర్తలైన ఆజాద్ అలియాస్ జాజు, అతడి భార్య రుబీనాను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. కాగా, గోల్ మార్కెట్ ప్రాంతంలో నివసించే ఆజాద్ టైలర్‌గా పనిచేస్తున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. ఆదివారం సాయంత్రం అప్పు కోసం మాధో రామ్‌ను అతడు కలిసినట్లు చెప్పారు. డబ్బు ఇచ్చేందుకు నిరాకరించడంతో వారి మధ్య వాగ్వాదం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆజాద్ కత్తితో మాధో రామ్‌ను పొడిచి పారిపోయినట్లు వివరించారు. అయితే ఆజాద్ భార్య రుబీనా సాక్ష్యాలను నాశనం చేసేందుకు ప్రయత్నించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. రక్తం మరకలు ఉన్న ఆజాద్ దుస్తులను ఆమె ఉతికిందని చెప్పారు. నేరాన్ని అంగీకరించిన నిందితులైన భార్యాభర్తలను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.




Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com